మహాత్ముడి జీవనం అందరికీ ఆదర్శం

- అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్
- జిల్లాలో గాంధీజీకి ఘన నివాళి

ఎలిగేడు : నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పెద్దపల్లి రూరల్ : నివాళులర్పిస్తున్న ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్,అధికారులు

సుల్తానాబాద్ : నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్

పెద్దపల్లి, అక్టోబర్2: మహాత్మాగాంధీ జీవన విధానం మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్, బీసీ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి జే రంగారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి దోమ ఆదిరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్ కుమార్, డీపీవో చంద్రమౌళి, డీఈవో డీ మాధవి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, కలెక్టరేట్ సీ సెక్షన్ పర్యవేక్షకుడు బండి ప్రకాష్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. పెద్దపల్లి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వచ్ఛ భారత్ దివస్, స్వచ్ఛతా హీ సేవ 2023, ఇండియన్ స్వచ్ఛతా లీగ్ లో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ సిబ్బందిని సన్మానించి ప్రశంసా పత్రలను అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేశ్, మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్, జూనియర్ అసిస్టెంట్ ఆరెపల్లి సురేందర్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, అకౌంటెంట్ సంతోష, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు,పాల్గొన్నారు.

ఓదెలలో..

ఓదెల, అక్టోబర్ 2: కొలనూర్‌లో గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ సామ మణెమ్మ-శంకర్, పెద్దపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ పాకాల సంపత్‌రెడ్డి, నాయకులు బండారి అయిలయ్య యాదవ్, జీదుల దివాకర్, కొల్లూరి మధునయ్య, జీదుల పాపయ్య, రాజేశం, కర్రె లక్ష్మారెడ్డి, ఆరోగ్యశ్రీ కార్యకర్త పర్శ శైలజ, ఆశ కార్యకర్తలు మణీంద్ర, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎలిగేడులో..

ఎలిగేడు, అక్టోబర్ 2: మండలంలోని అన్ని జీపీ కార్యాలయాల్లో మహాత్ముడికి నివాళులర్పించారు. ఎలిగేడు జీపీలో సర్పంచ్ బూర్ల సింధూజ ఆధ్వర్యంలో ప్రదర్శన ఏర్పాటు చేశారని తెలిపారు. ప్లాస్టిక్ వాడకూడదని, స్టీల్ పాత్రలు ప్లేట్లను వాడాలని ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం జీపీ పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. మండల పరిషత్‌లో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, తహసీల్‌లో ఆర్ఐ శైలజ నివాళులర్పించారు. జడ్పీటీసీ మండిగ రేణుక, ఎంపీపీ స్రవంతి, ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ రాజనర్సయ్య, పీహెచ్‌సీ వైద్యురాలు నిస్సీక్రిస్టినా, సింగిరెడ్డి రాజేశ్వరరెడ్డి, బూర్ల వెంకటసత్యం, జీపీ కార్యాలయాలలో సర్పంచులు మాడ కొండాల్‌రెడ్డి, అర్శనపెల్లి వెంకటేశ్వరరావు, సింగిరెడ్డి ఎల్ల వ్వ, ఆర్‌కే రాజా, దుగ్యాల స్వేత, తంగెళ్ల స్వప్న, గోపు విజేందర్‌రెడ్డి, చిలుముల సౌమ్య, పెద్దోల్ల అయిలయ్య, గొల్లె కావేరి, దేవరనేని ప్రభావతి, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ధర్మారంలో..

ధర్మారం,అక్టోబర్2: ధర్మారం ఏఎంసీలో చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావు గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి సరోజ, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి,బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, జిల్లా సభ్యులు పూస్కూరు రామారావు,ఎగ్గెల స్వామి,ఏఎంసీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, డైరెక్టర్లు నాడెం శ్రీనివాస్, గుండా సత్యనారాయణ రెడ్డి,సందినేని కొమురయ్య, సాగల కొమురేశం,అజ్మీరా తిరుపతి నాయక్, మిట్ట సత్తయ్య,రేగుల లక్ష్మి, దేవి వీరేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్,పార్టి యూత్ నాయకులు ఎండి అజాం బాబా, బాలసాని తిరుపతి,మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, అక్టోబర్ 2 : గాంధీ జయంతిని పురస్కరించుకుని మండలంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టారు.గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేశారు. సపాయి మిత్ర సభ్యులను సన్మానించి బహుమతులు అందజేసి అభినందించారు. గ్రామ సభలు నిర్వహించారు. ఇక్కడ దారబోయిన నరసింహం, సర్పంచులు మేచినేని సంతోష్‌రావు, పొలవేని వీరయ్య, బంటు ఎల్లయ్య, కొత్త శకుంతల, తొంటి పద్మ, కూసుకుంట్ల మంగ, రేశవేని రాధ, సొల్లు పద్మ, ఈర్ల మల్లేశం, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఎంపీవో కిరణ్, ఏపీవో సదానందం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జూలపల్లిలో..

జూలపల్లి, అక్టోబర్ 2 : మండలంలోని అన్ని కార్యాలయాలు, జీపీల్లో గాంధీ జయంతి నిర్వహించారు. ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఎంపీ వో కిరణ్, ఏపీవో సదానందం, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గాంధీజీకి నివాళి

సుల్తానాబాద్, అక్టోబర్ 2 : సుల్తానాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మదుసూధన్‌రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీవో శశికళ, మున్సిపల్ కమిషనర్ టీ మల్లికార్జున్, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 2: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, విండో చైర్మన్లు చదువు రాంచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం,ఉప సర్పంచ్ కర్ణాకర్‌రావు, ఎంపీటీసీ మాదాసి సువర్ణ రాంచంద్రం, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.

కమాన్‌పూర్‌లో..

కమాన్‌పూర్, అక్టోబర్ 2: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, జీపీ కార్యాలయాల్లో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామసభలు నిర్వహించారు. ఎంపీపీ రాచకొండ లక్ష్మీ, ఈజీఎస్ సోషల్ ఆడిటర్ తిమ్మరాజు శరత్ కుమార్, సర్పంచ్‌లు నీలం సరిత, బొల్లపెల్లి శంకర్, తాటికొండ శంకర్, కొండ వెంకటేశ్, కొమురమ్మ, కటకం రవీందర్, ఓదెలు, అన్నపూర్ణ, అనిత తదితరులున్నారు.

రామగిరిలో..

రామగిరి, అక్టోబర్2 : మండలంలోని పలు గ్రామాల్లో జీపీల ఆధ్వర్యంలో సోమవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు బుర్ర పద్మ, పల్లె ప్రతిమ, గాజుల ప్రశాంతి, కొండవేన ఓదేలు, గంట పద్మ, అల్లం పద్మ, ఎండీ మంజూర్ అహ్మద్, కమాన్‌పూర్ ఏఎంసీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, ఎంఈవో ప్రదీప్ కుమార్ నాయకులు బుర్ర శంకర్ గౌడ్, పీవీ.రావు, గంట వెంకటరమణారెడ్డి, అల్లం తిరుతి, కాపురబోయిన భాస్కర్, కార్యదర్శి రామ్మోహన్ పాల్గొన్నారు.

ముత్తారంలో..

మంథని రూరల్(ముత్తారం),అక్టోబర్ 2: ముత్తారం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ బండి రాజేశ్వరి, మండల పరిషత్‌లో ఎంపీడీవో కలికోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీవో వేణు మధవ్, ఆర్ఐలు శ్రీధర్, రాజిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మధన్‌మోహన్, నరేష్,సిబ్బంది సతీష్, మధు,వలి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్జీ-1 ఏరియాలో

గోదావరిఖని, అక్టోబర్ 2 : జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ క్యాంపెయిన్ 3.0. క్లీన్ లి నెస్ ఆఫ్ సైట్స్, పరిసరాల పరిశుభ్రత, స్క్రాప్ డిస్పోసల్, క్లియరింగ్ పెండింగ్ ఫైల్స్ ఇన్ ఆఫీసెస్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ జీడీకే-2,2ఏ,5లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పీవో చంద్రశేఖర్, డీజీఎం రామస్వామి, మేనేజర్ అనిల్ గబలె, శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గోదావరిఖనిలో..

కోల్‌సిటీ, అక్టోబర్ 2: పలు స్వచ్ఛంద సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పద్మశాలి సేవా సంఘం, పోపా, యువజన, మహిళా సంఘం ఆధ్వర్యంలో ర్యాలీగా వచ్చి మహాత్ముడి విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఇక్కడ సం ఘం నాయకులు బండారి రాజమల్లు, బూర్ల దామోదర్, శ్రీనివాస్, అనుమ రాజమల్లు, లలిత శ్రీ, కార్పొరేటర్ దయాకర్, జయరాములు, లింగమూర్తి, మాణిక్యం, వడ్డెపల్లి దినేష్, మాటేటి సతీశ్, వేణు పాల్గొన్నారు. విశిష్ట సేవలందిస్తున్న పలువురు పద్మశాలీ వైద్యులను సన్మానించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ అనిల్ కుమార్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్లు కన్నూరి సతీశ్, నగునూరి రాజు, కృష్ణవేణి పాల్గొన్నారు.

విద్యుత్ కేంద్రాల్లో..

జ్యోతినగర్, అక్టోబర్ 2: రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఎల్లక్ట్రికల్ డీఈ శంకరయ్య, రామగుండం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని మహాత్మాగాంధీ స్టేడియంలో సీజీఎం కేధార్ రంజన్‌పాండు గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉద్యోగులతో ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ చేపట్టారు. ఇక్కడ ఎన్టీపీసీ జీఎంలు ఏకే దేశాయి, ఎస్‌కే సాహా, మోహన్‌రెడ్డి, రవీంద్ర పటేల్, ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు ఉన్నారు.

అంతర్గాం, అక్టోబర్ 2: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దుర్గం విజయ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ జడ్పీటీసీ ఆముల నారాయణ, ఎంపీడీవో యాదగిరి పాల్గొన్నారు.

పెద్దపల్లి : కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న అడిషనల్ కలెక్టర్, అధికారులు

రామగిరి : గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ పద్మ

జ్యోతినగర్ : రామగుండం బీ థర్మల్ కేంద్రంలో నివాళులర్పిస్తున్న డీఈ, కార్మిక నాయకులు

Summons for Settlement of Issus
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: MANTHANI
OS.NO. 27 OF 2018
Between:
Naraveddi Laxmi ...Plaintiff
AND
Malka Mallesh and others
...Defendants
To,
Varahala Chandrashekar, S/o.Not Known, age:45 years, R/o Manthani Town and Mandal
Whereas the above Plaintiff has instituted a Suit against you for declaration with recovery of possession .You are hereby summoned to appear in this court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 13th Day of OCT 2023 at 10:30'O clock in the forenoon to answer the claim and further you are hereby directed to file within 30 days of service of this summon a written statement of your defense and to produce on the said day all documents in your possession or power up on which you base your defense. Take notice that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.
Sd/- **MEKALA MALLESHAM YADAV**
Advocate
Shanthingar, Peddapalli. Cell: 9848410489